Reg. No. 757.

అభినవసరస్వతి

యమునోక మాసపత్రిక

అష్టావధాని జానపాటి పట్టాభిరామశాస్త్రిచే

ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 13 | 1921 సం॥ జూలై | సంచిక 7

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు.

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur, by the Editor Ashtavadhani
Janapati Pattabhirama Sastry.

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిస్వాముల వారు.

2 శ్రీ శ్రీ రాజా గద్వాలసంస్థానాధీశ్వర సీతారామ భూపాల బలవంత్ బహద్దరువారు, గద్వాలసంస్థానము.

పోషకులు

1 రామసింగుగారు, నెల్లూట్ల హాపురపు సంస్థానము మేనేజరు, నెల్లూట్ల.
2 రాయువరపు గవర్రాజుగారు, మాలపేట.
3 కాతా సూర్యనారాయణరావుగారు, మర్చెంటు, బెజవాడ.
4 జాగర్లమూడి కుప్పుస్వామి నాయుడుగారు, కారంచేడు.
5 అల్లాడి లక్ష్మణరావుగారు, కరణం, జంగపల్లి.
6 రంగావఝ్ఝల హనుమయ్యగారు, జిల్లాకోర్టు వకీలు, నర్సారావుపేట.
7 గూండూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూరు.
8 కందుకూరు లక్ష్మీప్రసాదరావు బహద్దూరు జమీందారుగారు, ఉర్లాం.
9 మోతే గంగరాజుగారు-విస్సన్నపేట, కుందేపల్లియెస్టేటు జమీందారు.

సహాయకులు

1 పట్వారి నారాయణరావుగారు, క్షీరసాగరము.
2 చింతలపాటి యజ్ఞయ్యగారు, మర్చెంటు, బెజవాడ.
3 జాలూరి వెంకటరత్నంగారు, వకీలు, గుంటూరు.
4 తమ్మన రామకృష్ణయ్యగారు, మర్చెంటు, బందరు.
5 వెలమకన్ని శోభనాద్రిరావుగారు, అడ్లూరు సివారు.
6 తంగెడ నరసింహారావుగారు, కరణం, మోజర్లాంపాడు.
7 ఎనమండ్ర లక్ష్మీనరసింహాంగారు, మర్చెంటు, బెజవాడ.
8 నెల్లూట్ల కేశవరావు దేశముఖుగారు, నెల్లుట్ల.
9 వావిళ్ల వెంకటేశశాస్త్రిగారు, చెన్నపట్టణం.
10 పంచాయతి సంఘమువారు, పిడుగురాళ్ల.
11 పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు, బెజవాడ.
12 తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల.
13 పిల్లలమర్రి సోమయాజులుగారు, తహసీలుదారు, ఒంగోలు.
14 కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట.
15 రాచకొండ వెంకటరామయ్యగారు, మర్చెంటు, వినుకొండ.
16 మెదకు కిషన్‌రావు దేశముఖుగారు, కల్లబల్లి.
17 రావిప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసుసబ్ యినస్పెక్టరు, రామకృష్ణరాజుపేట.
18 గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసబుయిన్స్పెక్టరు, తాడేపల్లి
19 నారపరాజు వెంకటలక్ష్మీనరసింహారావు దేశముఖుగారు, తమ్మవరం.
20 దేవె రాజారాంబావగారు ఇనాందారు, దోమకొండ

అభినవసరస్వతి.

సంపుటము ౧౩ { గుంటూరు, దుర్మతి సం॥ ఆషాఢ మాసము. } సంచిక ౭.

కృతివిమర్శనము.

ప్రకృతి:—ఇది యొక మాసపత్రిక. బెజవాడనుండి ప్రచురింపఁబడుచున్నది. సనాతనధర్మమునకు భంగములేకుండ దేహారోగ్యమును సంరక్షించుకొనఁదగిన సాధనములే విశేషించి యిందుఁ బ్రకటింపఁబడుచుండును. గావున నారోగ్యకాముకులగు పూర్వాచారపరాయణుల కందఱికి నీపత్రిక యావశ్యకరణీయము. మానవప్రపంచము ననేకామయముల కాలవాలములగుచు ననేకౌషధసేవనముచేఁగూడ నవిచ్ఛిన్నమైన పూర్ణారోగ్యమును బడయఁజాలక యుండియుంట సర్వజనవిదితము. అట్టిజనులు తుద కన్నిట విసిగి తొట్టిస్నానము చేయ నారంభించి జిహ్వాలౌల్యము విడనాడి దృఢశరీరులగుచున్నారు. ఆవైద్యసాధనమంతయు నీపత్రికయందుఁ దేటపఱుపఁబడుచుండును. మఱియు, యోగశాస్త్రమునకు సంబంధించిన ధౌతిమున్నగాఁగల గర్భశోధనకృత్యముల కనుకూలములైన యెనిమా మొదలగు వైద్యవిధానములును నిందు బోధింపఁబడియెడు. ఇందుఁ బేర్కొనఁబడియెడి భైషజ్యమువలన ననామయవంతులైన యనేకుల యభినందనపత్రములుగూడ దీనఁ గానవచ్చెడిని, కాఁబట్టి యీపత్రిక పూర్వాచారపరాయణులకును నవనాగరికులకును నెల్లరకును నత్యుపయోగకరమైనది యని మాయభిప్రాయము. ఇందలి యొక్క వ్యాసము మాత్రము దిగువ నుదహరింతుము. దీనిచందా సం॥ రు ౧-౮-౦ లు మాత్రమే. వలయువారు బెజవాడకు వ్రాసికొనవలెను.

నీ రే ఔ ష ధ ము ఇ క రో గ మే లే దు.

(దాచేపల్లి రామబ్రహ్మశాస్త్ర్యులు.)

మన ధర్మశాస్త్రములందలి కర్మకలాపమంతయు దేహారోగ్యమున కనుకూలముగ నున్నది. ఎట్లనిన. స్నానము సూర్యోదయాత్పూర్వమే చేయవలయును. సూర్యోదయాత్పూర్వమే యాచమనము విధింపబడియున్నది. ప్రాతఃకాలస్నానము వలన సకలవ్యాధులు నివర్తించుటయేగాక ఆయురారోగ్యములు వర్ధిల్లును. భార్గవసంహితయందు "బ్రాహ్మీముహూర్తమున సూక్ష్మజీవులు నీటిలోపలి భాగమునందె యుండును. ఆసమయమున నీరు నిర్దోషముగను, పరిశుద్ధముగనుండు," నని చెప్పబడియున్నది. పరిశుద్ధజలము స్నానపానములవలన దేహమందలి మలములను వెలువరించుటయేగాక, ఎట్టివ్యాధిరోగమును రాకుండ గాపాడును. మన వైద్యశాస్త్రమునందు, శ్లో॥ అంభాంసి ప్రసృతిరష్టౌ పావనుదితే పిబేత్ । వాతపిత్త కఫాన్జిత్వాజీవేద్వర్ష శతం సుఖీ ॥ సూర్యోదయాత్పూర్వమే యెనిమిదపుడిసెళ్ళ నీళ్ళు ప్రతిదినము త్రావినట్లయిన వాత పిత్త శ్లేష్మ రోగంబులను జయించి శతవర్షంబులు నిరోగియై జీవించగలడు అనియు. శ్లో॥ అర్శశ్శోథగ్రహిణ్యో జ్వరజఠర జరాకోష్ఠ మేదోవికారాః । మూత్రాఘాతాస్త్ర పిత్తశ్రవణగళశిరశ్శ్రోణిశూలాక్షిరోగాః । యేచాన్యే వాతపిత్తక్షతజ కఫకృతా వ్యాధయస్సంతి లోకేతాంస్తానభ్యాసయోగా దపహరతిపయః పీతమంతే నిశాయాః ॥ తెల్లవారకపూర్వము జలము ప్రతినిత్యము త్రాగుట అభ్యాసము చేసినేని అర్శరోగము, శోథజాడ్యము, జ్వరము, కడుపుశూల, నడుమునొప్పి, మేదోవికారము, మూత్రవ్యాధులు, పిత్తరోగములు, చెవి, కంఠము, నెత్తి, పిరుదులు, వీనికిసంబంధించిన వ్యాధులు వాత పిత్త శ్లేష్మదోషములచే జగత్తునందుండు రోగములన్నియు పరిహారమగుచున్నవి, అనియు వ్రాయబడియున్నది. నీటియందిట్టి ప్రభావముండుటవలన, సంధ్యాభాష్యకారులును నక్షత్రములు గనుపడునపుడు సంధ్యావందనముచేయుట యుత్తమమనియు, నక్షత్రములు

బు ప్రస్నానము చేయుట సాధ్యము కానిచో, సూర్యోదయానంతరమున చేయవచ్చు, అధమపక్షము చెప్పియున్నారు. సంధ్యావందనము పూర్తియగుసరికల నెన్నియోమారులు ఆచమనము చేయవలసియుండును ఆచమనము చేయునపుడు కేశవాయ స్వాహా యను దివ్యమంత్రముచ్చరించి జలమును గ్రోలుదురు. ఉదకపానమువలన దేహారోగ్యమును, భగవన్నామోచ్చారణమువలన పాపమునశించి ముక్తియును కలుగును. కావున ప్రాతఃస్నానమును, జలపానమును సకలరోగనివారణమునకును ఆరోగ్యసంపాదనమునకును మిక్కిలి ముఖ్యములు.

నల్లగొండచరిత్రము :— ఇయ్యది శ్రీ వీరశైవలింగకంఠాభరణ గ్రంథమాలకుఁ బహుమానకుసుమముగాఁ బ్రచురింపఁబడిన యొక వచన రూపగ్రంథము. దీనిరచించినవారు సుకవిమణి ప్రాకృతదాంపత్యము కర్పూరమంజరి మొదలగునవి వ్రాసి ప్రసిద్ధివహించిన శేషభట్టరు వెంకట రామానుజాచార్యులుగారు. నల్లగొండయొక్క పూర్వోత్తరము లన్నియు నిందుఁ జక్కగాఁ దెలుపఁబడియున్నవి. అప్పట్టణము నిజాము రాజ్యమందలిదగుటవలన మొదట తద్రాజ్యవిస్తీర్ణమునున్నగు నవసరాంశములు వ్యక్తీకరించి పదపడి నల్లగొండయొక్క యుత్పత్తి మొదలింతవఱకు నచ్చటజరిగిన యుద్ధములను బాలించినప్రభువులను సక్రమముగాఁ జేర్కొనుచు మృదుమధురశైలిలో వ్రాయఁబడిన యుపోద్ఘాతము చరిత్రజిజ్ఞాసువుల కత్యంతోపయోగకరమై యున్నయది. నల్లగొండమండలము వైశాల్యము జనసంఖ్య మున్నగునవి తెలుపుటయే కాక తదంతర్వర్తులగు ముఖ్యముఖ్యప్రదేశముల యన్నింటిసమాచారములు విపులముగా వ్రాయఁబడియున్నది. ఇట్టిచరిత్రకారుల సంబంధముగలిగియున్న యీగ్రంథమాల కిదివఱకే నిజాము దేశమందలి భాగ్యవంతులును జమీందారులు నగు సత్పురుషు లెందఱో తోడుపడియున్నారు. ఇంకను దోడ్పడి పెద్దచరిత్రములనే ప్రకటించి లోకోపకారము నొనరింతురుగాత. ఈవీరశైవలింగకంఠాభరణగ్రంథమాలకుఁ బ్రవేశకట్నము ౦-౮-౦ సంవత్సరపుఁజందా

౧-౨-౦ ప్రకృతగ్రంథమూల్యము ౦-౩-౦ వలయువారు వీరేశలింగ కంఠాభరణగ్రంథమాల నల్లగొండ, నైజామని వ్రాసికొనవలెను.

సత్యసంకల్పుఁడు

భరతవర్షము మొదటినుండియుఁ జాలమంది సత్యసంకల్పులకు నివాసస్థానము. వర్ణాశ్రమధర్మములను నిర్వర్తింపుచు శాంతశమదమాది సకలసద్గుణభూయిష్ఠులై నిగ్రహానుగ్రహసమర్థులగు బ్రహ్మర్షులును రాజర్షులును బూర్వమం దీభారతభూమి ననేకు లుండియున్నట్లు మనము పురాణేతిహాసాది ప్రాచీనచరిత్రలయందుఁ జదువుచున్నవారము. సత్యశౌచాదులనుండియు విశేషించి పాతివ్రత్యమునుండియు స్త్రీలుకూడ శాపానుగ్రహసమర్థలై యుండినట్లు తెలియనయ్యెడి. అట్టిదేశమున రానురాను యుగానురూపముగా ధర్మాచరణమును దద్ద్వారమున మహిమలును సన్నగిల్లి, శ్లో॥ కృతే తాత్క్షణికశ్శాప స్త్రేతాయాం దశభిర్దినైః॥ ద్వాపరే చైకమాసేన కలౌ సంవత్సరేణతు॥ అను పరాశరోక్తిప్రకారము కృతయుగమునఁ దత్క్షణము కార్యకారులైన శాపానుగ్రహము లిక్కలికాలమునకు సంవత్సరమునకువచ్చినవి. సంవత్సరమునకైనను స్వధర్మపరాయణులై సత్యశీలాదులు సంతతము ననుష్ఠించుచుండెడి సజ్జనులే శాపానుగ్రహసమర్థులయ్యెదరు. అట్టివారి సత్సంకల్పములే సత్యములయ్యెడిని. పాపభూయిష్ఠమైన యిక్కలికాలమునఁగూడ నట్టిపురుషులు కొందఱుండకపోలేదు. కాని యొకరు చెప్పవలసిన యవసరములేక యాబాలగోపాలముఁ గనుగొనఁదగిన యమ్మహాపురుషుఁ డిప్పట్ల గాంధిమహాత్ముఁడు. అతఁడు సహాయనిరాకరణవాదమును స్థాపించి సంవత్సరమునకు స్వరాజ్యముసంపాదించెదననియు ముందు తత్సాధనముగఁ గోటిరూప్యము లార్జింతుననియుఁ డమటమువేసి చెప్పుచున్నవాఁడు. ఆఱుమాసములైనది. కోటిరూపాయలు గూడినవి. ఆయనసత్యసంకల్పత యిప్పటికందఱకును స్పష్టపడినది. ఇఁక స్వరాజ్యసంపాదనమునకును సందేహముండదు. కావున

నా సత్యసంకల్పుని సదభిప్రాయానుసారము సర్వజనులును సహాయో ద్యమ మవలంబించి స్వరాజ్యసుఖమును సత్వరంబుగఁ బడయుదురు గాక. సభావిషయమునందప్పుఁ జండాలసంసర్గము సర్వదా సమ్మతింప కుందురుగాక.

—• ఉత్తర ప్రత్యుత్తరములు •—

9—5—1921

బ్రహ్మశ్రీ శివపురపు వీరభద్రపాకయాజిగారికి.
శ్రుతిధర్మ సంజీవినీపత్రికా సంపాదకులు

అయ్యా! గవర్నరుపేట, బెజవాడ.

తమ ది 15 వ మార్చి 1921 సం॥ సంచికను జదివితిని. అస్పృశ్యతనుగుఱించి మీరు శ్రీ మహాత్మగాంధిగారికి వ్రాసిన లేఖలలోఁగాని యితరప్రదేశములలోఁగాని శ్రీవారికి "మహాత్మ" శబ్దమును జేర్చియుండలేదు. ఇంతియేకాక ద్వారకా శారదాపీఠ శ్రీశంకరాచార్యస్వాములవారు మొదలగువారిని విమర్శించు సందర్భములలోను మఱికొన్నిచోట్లను గొన్నియలక్ష్యభావములను గనఁబఱచి నపర్ష్హావిశంసములు చేసియున్నారు. మీకుఁ దెలిసినంతవఱకు విషయమును నెట్టిమహాత్ములకైనయినను జర్చించవచ్చును. గాని పూజ్యులయెడ నలక్ష్యభావములు గనఁబఱచుట లోకకంటకముగ నుండును.

చిత్తగించవలెను,
యనమండ్ర లక్ష్మీనరసింహము.

ది 10—5—1921.

బ్రహ్మశ్రీ యనమండ్ర లక్ష్మీనరసింహముగారి
దివ్యసన్నిధికి—బెజవాడ.

అయ్యా!

తాము 9—5—21 తేదీ వ్రాయించిన యుత్తరము చేరినది. అందలిసంగతులు గ్రహించి పరమానందభరితుఁడనైతిని. తమకు నాయం దత్యంతదయయుండుటచేతనే నా కెన్నఁడేని నెవ్వరిచేనైన

బాధకలుగునేమోయను సంశయముతో నాక్షేమమునుగోరి యీయుత్తరమును వ్రాయించితిగాని త్రికరణశుద్ధిగా నమ్ముచున్నాను. ముందును నిట్టి బోధనలు గనుపడినపుడు తెలియఁజేయుచు నా కృతజ్ఞతకుఁ బాత్రులయియుండవలయునని కోరి ప్రకృతముగను వచ్చుచున్న వాఁడను.

ఎటువంటి మహాత్ములకైనను దెలిసిన విషయమును గూర్చి చర్చించవచ్చునని తాము సెలవిచ్చియున్నారు. అందుచేతనే శ్రీయుత గాంధీమహాశయులు లోకమాన్యులు లోనగు వారితో నస్పృశ్యతను గుఱించియు నితరవిషయములను గుఱించియుఁ వివాదపడుచున్న వాఁడను. శ్రీ గాంధిగారికి మహాత్మ శబ్దమును జేర్చకుండుట యొకదోషముగాఁ దాము పరిగణించియున్నారు శ్రీగాంధిగారు చేయుచున్న బోధ శాస్త్రాచారవిరుద్ధమై లోకమునకు హానిగలిగించునది కాన వారి బోధ నెవరును వినఁగూడదని చెప్పుచున్న నేను వారికి మహాత్మయను బిరుదమును వాడిన నది పరిహాసార్థమగునని వాడనైతి. ఇదిగాక యితరులు శ్రీగాంధిగారిని మహాత్ములని యంగీకరించితిరి కదా? వారు చేసిన బోధనను ప్రతిఘటించఁదగునా? యనియడిగిన సమాధానము చెప్పుట కష్టమని యెంచియునట్లు వ్రాయనైతిని. కాన నది నాకుదోషముగాని వారికి నష్టముగాని కలిగింపనేరదు.

భ్రాతృవరా! ద్వారక కరవీరుపీఠాధిపతులు సంఘసంస్కారులు. అవి కల్పితపీఠములు. ఒకవేళ సరియైన పీఠములైనను వారు లోకమునంతను నొక్కసారి చండాలురలోఁ గలుపు తీర్మానమును నంగీకరించినపుడు వారికిఁబూజ్యత యెటులుండును? అది లోకకంటకమెట్లయ్యెడిని? లోకమంతయు వారు చెప్పిన చండాలత్వమున కంగీకరించిననాఁడుకదా నేను లోకకంటకుఁడనయ్యెదను? ఇంకను గలి తన ప్రభావమును బరిపూర్ణముగా వ్యాపింపఁజేసియుండలేదు. తమవంటి స్వధర్మాభిమానులింకను నూటికిఁదొంబదితొమ్మిదిమందియున్నారను పరమవిశ్వాసముతో నున్నవాఁడను. కాన లోకవినాశనమునకై బయలుదేరిన కృత్రిమపీఠాధిపతులకును బోధకులకును నాకంతనాళ

మునఁ బ్రాణవాయువులు సంచారముచేయుచున్నంతకాలములో జంకి వ్రాయువాఁడను గానని విన్నవించుకొనుచున్నవాఁడను.

శివపురపు వీరభద్రపాకయాజి.

బ్రహ్మశ్రీ శివపురపు వీరభద్రపాకయాజిగారికి,
శ్రుతిధర్మసంజీవినీ పత్రికాసంపాదకులు,
గవర్నరుపేట, బెజవాడ.

అయ్యా!

తాము ది 10-5-1921 తేదిన వ్రాయించిన యుత్తరము చేరి సంగతులు తెలిసికొంటిని. నన్ను స్వధర్మాభిమానుఁడనియును మీ క్షేమమును గోరి లోపములను దెలియఁబఱచినందులకు మీ కృతజ్ఞతకుఁ బాత్రుఁడనైతిననియును వ్రాయుటకంటె నా సలహా నంగీకరించియుండిన నా సానుభూతి బలపడియుండును.

శ్రీ మహాత్మగాంధికి నస్మదాదులిచ్చు గౌరవాగౌరవములు మన గౌరవాగౌరవములను స్థిరపఱచుటకు మాత్రమే యుపయోగించుననియును నా మహానుభావుఁడు వీనికి విలక్షణుండై వెలుఁగుచున్నాఁడనునదియును బ్రత్యక్షప్రమాణము. జీవుల సంఘకర్మములచే యుగధర్మములను మార్చెడి ప్రభువులను వారి ననుసరించి ప్రజలును బ్రవర్తింపుదురను విషయము నెల్లపుడును మఱవఁదగినది కాదు.

ఆయాకాలములయందు ధర్మములు దేశకాలపాత్రముల ననుసరించి నడుచుచుండుననువిషయము నట్టిదే. అతఁడు మహాత్ముఁడననేల. ఈశ్వరావతారమగుటచేతనే ప్రభుత్వవిధానము మార్పుచెందినఁగాని ధర్మసంస్థాపనకు వీలు లేదని యెంచి యలుకఁబూని కాలము ననుసరించి యతనికి సహజమగు ప్రయత్నములను జేయుచున్నాఁడు. అందుకుఁ బీఠాధిపతులు మతపురుషులు మున్నగువా రందఱుఁ దోడ్పడి స్వధర్మములను నెఱవేర్చుచున్నారు.

ఇట్టితఱిఁ గూడ వా రస్పృశ్యతను సభలకుమాత్రమే వర్తింపఁ జేసియున్నారు. అయ్యాది వారియుద్యమతత్త్వము ననుసరించి యొక

తీర్మానరూపమునఁ బెట్టి కొందఱు సానుభూతికిఁ బాత్రులైరే కాని యిక్కాలమున నెవ్వరైన దాని విరోధించినఁ బ్రయోజనముండునా? "ఈయస్పృశ్యత యంతర్జాతీయవివాహములకుఁగాని భోజనపానాదులకుఁగాని ముడిపెట్టఁగూడ" దని మహాత్ముఁడెలుగెత్తిచాటుచున్నాఁడు.

... ...

ఈస్థితిగతులను బట్టి ప్రస్తుతము గృహకల్లోలమనుపించుకొనఁ దగు నస్మదాదులసంశయములు వారికి గోచరముగానట్లు గ్రహించుట హాస్యాస్పదమగును. ఇయ్యది గృహకల్లోలము పోనిండు. కుటుంబమున కేహానియు లేకుండ ముందు చూచుకొనినపిమ్మటఁగదా లోని కలహముల నివారణకొఱకుఁ బ్రయత్నించుట? అట్లుచేయఁగూడదా? "లోకవినాశనమునకై బయలుదేరిన కృత్రిమపీఠాధిపతులకును బోధకులకును నాకంఠనాళమునఁ బ్రాణవాయువులు సంచారముచేయుచున్నంతకాలములో జంకి యూరకుండను గానని విన్నవించుకొనుచున్నా"నని వ్రాసియున్నారు. మతాచారధర్మములను నిలువఁబెట్టుటకై తమ ప్రాణవాయువులున్నంతకాలము తాము జంకక యెవ్వనితోనయినఁ జర్చింతురనికదా దీనిఁబట్టి నేను దెలిసికొనవలయును అట్లగుచోఁ బ్రజలధర్మవర్తనులై ప్రవర్తించునపుడు శాసించి ధర్మస్థాపనచేయని యెడల నాపాపము ప్రభువునకుఁజెందుననికదా మీరు మహాత్మునకు వ్రాసిన యుత్తరములో నుదహరించిన ధర్మశాస్త్రములు ఘోషింపుచున్నవి. తమప్రాణము లున్నంతకాలము నధర్మములను సహించనిది నిజమగునెడలఁ బ్రభుత్వమువారితో దీనినిగుఱించి యెపుడయినఁ జర్చించితిరా? లేనిచోఁ గారణమేమి? మీ డి 15-3-1921 సంచికలో "యస్పృశ్యతామండన"మనుదానిలో నిప్పటి యాంగ్లేయప్రభువులు మతధర్మములను శాసించి నిలువఁ బెట్టుటకుమా ఉపేక్షకులమై యుండుదుమని చెప్పిరనుటయేగాక కొందఱిని మతభ్రష్టులను జేయుచున్నట్లుకూడ మీరు వ్రాసియున్నారు. ఇందులకుఁ దామేమయినను

జర్పించియుంటిరా యని మయినఁ బ్రశ్నించవలసివచ్చినది. అయితే మీరు వ్రాసినదానికి జబాబుగా నీవిషయము వ్రాయవలసివచ్చినదేకాని ప్రభుత్వమువారితోఁ జర్పించుట కవకాశమున్నదాదులకుఁ గలుగదనియును మీ వాదసౌకర్యమునకొఱకుమాత్రమే మీరట్లు వ్రాసియుంటిరన్నియును గ్రహించుట సులభము. వ్యక్తులగౌరవములవిషయమునకుఁ జేరియుండుటచే నందుకుఁగూడ నేను జబాబు వ్రాయవలసివచ్చినది.

మీపత్రిక దేశాభ్యుదయమునకుఁ దోడ్పడుటకుమాత్రముగా నంతఃకలహములకాస్పదమగునేమో యనువిషయమంపై దృష్టి మరల్పఁదగును

యనమండ్ర లక్ష్మీనరసింహము
15-5-2

ఆదిమాంధ్రులా?

మనవారలిప్పుడు పత్రికలలోను వ్యాసములలోను నూతనముగా రచించెడి గ్రంథములలోను నాదిమాంధ్రులనియొకశబ్దము నుపయోగించుచున్నారు. దీని కర్త యెవరైయుండునో పుమసి విచారింపఁగాఁ జండాలురు పంచములు మాదిగలనుశబ్దములచే మనము వ్యవహరించుతెగను నీ యాదిమాంధ్రులను వాడిరట్లు కానవచ్చుచున్నది. ఏ చరిత్రాంశమును నేప్రమాణములను బట్టి యీపదము పిగికొనంగిరో తేటపడకున్నది. భరతవర్షమునంతను మను ప్రియవ్రతోత్తానపాదులు మొదలుకొని క్షత్రియులు పరిపాలించుచు వచ్చిరి. ఆసేతుశీతాచలము దేశములం దంతటను గ్రామములుఁ బట్టణములు నుండినట్లే కానవచ్చెడిని. ఆయాస్థలములందు బలి శిబి సగర రామ ధర్మరాజాది క్షత్రియులచేతను నగస్త్య గౌతమ భరద్వాజ ఋష్యశృంగాదిమహర్షులచేతను బ్రతిష్ఠితములైనవని పురాణములందుఁగూడఁ జెప్పఁబడిన శివవిష్ణ్వాదిదేవాలయము లుత్తరదేశమునందేకాక యాంధ్రకర్ణాటకద్రావి

సిద్ధములై యున్నయవి. అప్పుడా దేశములలో నివసించుజను లాయా భాషలవాడుచు నాంధ్రులు కర్ణాటకులు ద్రావిడులని విశేషసంజ్ఞలం జెందియుండుట కభ్యంతరముండదు. అనాదికాలమునుండి దేశభాషలు వాడుకలోనున్నట్లు మనుస్మృతియందుఁ బ్రమాణముగలదు. ధర్మశాస్త్రనిబంధనములందునను "నాంధ్రకర్ణాటక మహారాష్ట్రచోళఘూర్జరాః పంచద్రావిడా స్సారస్వతాః కాన్యకుబ్జా గౌడా ఉత్కలమైథిలాఇతి పంచగౌడా" యని బ్రాహ్మణులు పదివిధములుగాఁ గలరని నిరూపింపఁబడియున్నది. దీనిబట్టిచూడఁగా నాయాదేశములలోని ప్రజలందఱును నాదిమాంధ్రులు నాదిమకర్ణాటకులు నాదిమచోళులు నాదిమఘూర్జరులు నాదిమమహారాష్ట్రులనియే చెప్పవచ్చును. లేదా యాదిపద మవ్యావర్తకముగాన నాంధ్రులు కర్ణాటకులు ద్రవిళులు ఘూర్జరులనుటయే మంచిది. ఆయాదేశములందుఁ గల వర్ణచతుష్టయములోని స్త్రీపురుషదోషముచేనిఁకఁ గొన్ని సంకర వర్ణము లుద్భవించినట్లును వారికిఁ బ్రత్యేకనామములును బ్రత్యేకవృత్తులు నున్నట్లును ధర్మశాస్త్రములందు విధింపఁబడియున్నది. మనుస్మృతి ౧౦వ యధ్యాయము ౧౨ వ శ్లోకమైన "శూద్రా దాయోగవః క్షత్తా చండాల శ్చాధమో నృణాం, వైశ్యరాజన్యవిప్రాసుజాయంతే వర్ణసంకరా" యనునది శూద్రునివలన బ్రాహ్మణ స్త్రీయందుఁగలిగిన సంతానమునకుఁ జండాలుఁడని పేరనియు నయ్యది వర్ణములలో నధమమనియుఁజెప్పుచున్నది. ఇట్టిచండాలు రాయాదేశములందుఁ గలరు. దేశభాషలలో వారిని వేఱువేఱుపేరులతోఁ బిలుచుచుండినను సంస్కృతభాషాభిజ్ఞు లందఱును జండాలురనియే వాడుదురు. ఇటులుండఁ జండాలు రాదిమాంధ్రు లెటులగుదురు? వారికి వృత్తులును "చండాలశ్వపచానాంతు బహిర్గ్రామా త్ప్రతిశ్రయః, అపపాత్రాశ్చ కర్తవ్యా ధనమేషాం శ్వగర్దభం॥ వాసాంసి మృతచేలాని భిన్నభాండేషు భోజనం, కార్ష్ణాయస మలంకారః పరివ్రజ్యాచ నిత్యశః, నతై స్సమయమన్విచ్ఛే త్పురుషో ధర్మమాచరన్, వ్యవహారో మిథ స్తేషాం వివాహస్సదృ

శ్చైన్సహా" యను మనుస్మృతి ౧౦ వ యధ్యాయము ౫౦,౫౧,౫౩ శ్లోకములు చండాలురు గ్రామములకు వెలుపల నూరుగట్టుకొని యుండవలెనని యుఁ కుక్కలు గాడిదలే వారికి ధనమనియు మృతుల వస్త్రములు ధార్యములనియు నుక్కుతోఁజేసిన భూషణముల ధరింపవలెననియు భిన్న పాత్రములందు భోజనముచేయవలెననియు సజాతీయులతో వివాహమాడవలెననియు బ్రాహ్మణాదుల ధర్మాచరణసమయములయందసంభాష్యులనియుఁ జెప్పుచున్నవి. మహర్షులు సర్వభూతదయాళువులైనను నతీంద్రియజ్ఞానము గలవారలగుటచే నేవర్ణమువారీరీతినుండినఁ బరమార్థవ్యవహారములకు భంగముగలుగదో యాప్రకారముగా మండుసటుల నియమించిరి, సర్వవర్ణములందును దయగలవారగుటచేతనే యందఱకును వృత్తికల్పనమును జేసిరి. ఇప్పటికిని జండాలురు మృతులవస్త్రముల సేకరించుచు గ్రామముల వెలుపల గూడెములఁగట్టుకొని నివసించుచు గ్రామరక్షణమునకును వ్యవసాయపుఁ గృత్యములకును దోడ్పడుచుఁ దక్కినవర్ణములవారివలన నాయాలాభములం బొందుచు శాంతచిత్తులయియేయున్నవారు ప్రతిమనుజుఁడును గౌరవమును గోరునుగాని "సమానానా ముత్తమశ్లోకో౽స్తు" స్తపి చెప్పినవిధమునఁ దన జాతివారిలోఁ దా నగ్రగణ్యుఁడు కావలెననియే కోరును. అట్లిప్పటికిని హీనవర్ణము మొదలు ఉత్తమవర్ణము పర్యంతమును బెద్దమాదిగ పెద్దచాకలి పెద్దసెట్టి సభాపతి మొదలగు పేరులతో గౌరవింపఁబడుచు శాంతచిత్తులయియే వర్తించుచున్నవారు. బ్రాహ్మణుఁడు పెద్దసెట్టి గావలెననికాని పెద్దసెట్టి సభాపతి గావలెననికాని యపేక్షించుట యరుదు. లేదనియే చెప్పవచ్చును. నిజ మిట్లుండ నీధర్మశాస్త్రములను నీపురాణములను ననాదిసిద్ధమగు లోకవ్యవహారమును సరకుగొనక ౮౦౦ సం॥ క్రింద మనదేశము కలదనియే గుఱుతెఱుంగని యాంగ్లేయులు వ్రాసిన కొన్ని మాటల నాధారముచేసికొని భరతఖండమంతయు మొదటఁ జండాలాక్రాంతమై యుండెననియుఁ దరువాత నార్యులువచ్చి దాని నాక్రమించి చండాలు రస్పృశ్యులని యెంచిరనియు

వారలే మొదటినుండి మతద్వేష్టులనియుఁ జెప్పుటకును విశ్వసించుట
కును గడఁగుట గొప్పప్రమాదము. శాసనములందుఁగాని గ్రంథము
లందుఁగాని యెచ్చటను వీరుచేసెడి వాదముల కాధారములేదు. కేవ
లము స్వకపోలకల్పనముచే నూహించెదరు. విరుద్ధములగు స్మృతివచ
నములు గనఁబడుచుండ నిరాధారమగు వీరియూహ చెల్లనేరదు.
కొందఱు వేదమందుఁ జండాలపదమే లేదనియెదరు. అదియుఁ బొర
పాటు. "అథ య ఇహ కపూయచరణాః కపూయాం యోని మాప
ద్యంతే శ్వయోనిం వా సూకరయోనిం వా చండాలయోనింవా" యను
బృహదారణ్యక శ్రుతియందు గొప్ప పాపకర్మముల నాచరించినవారు
జన్మాంతరమునఁ గుక్కలై కాని పందులై కాని చండాలురై కాని పుట్టె
దరని చెప్పఁబడియున్నది.

పాపకర్మవశముననే చండాలజన్మము సంభవించును గావున వారి
సంసర్గము పాపావహమగునని యెంచి బ్రాహ్మణాదులు వారిని సంఘ
మునకు దూరముంచిరి. జనులకు స్నానపానముల కుపయోగించెడి
జలప్రవాహములోనికి మురికికాల్వ ప్రవహించుచుండఁగా జనారోగ్య
మునకుపహా చా కాలువను ప్రవాహములోఁ జేరకుండునట్లు లేర్పాటు
చేయుట లోకసిద్ధము. అటులనే యసంకీర్ణములగు బ్రాహ్మణాదివర్ణ
ములలోఁ జేరకుండునట్లు సంకీర్ణుల విభజించుట ప్రాచీనుల నాగరికతకు
భూషణమే కాని దూషణము గానేరదు. ఇటుల వ్రాయుటచే ధర్మశా
స్త్రప్రణేతలకుఁగాని సద్ధర్మాభిమానులకుఁగాని చండాలాదులయెడ ద్వే
షము గలదని యెంచఁగూడదు. వారికి జీవనోపాయము లుండఁగూడ
దనియు నివాసస్థానము లుండఁగూడదనియు వీరితలంపుగాదు. ఇప్పటి
కిని గ్రామములందు మృతములగు పశువుల చర్మముఁ బ్రతిఫలముగో
రకయే పంచముల కుచితముగానిచ్చుట యాచారసిద్ధమైయున్నది. ఈ
వృత్తిచాలదా వారికి సంపూర్ణజీవనము గలుగఁజేయుటకు ? బ్రాహ్మ
ణులు జ్ఞానాధికులయ్యు జనులు నీచమని యెంచెడి ప్రతిగ్రహమునే
తమకు ముఖ్యవృత్తిగా నేర్పాటుచేసికొనిరి. లాభకారులగు వాణిజ్య

కృష్యాదులు తమకుఁ గూడదని పట్టుదలతో నిషేధించిరి. ఇట్టి ధర్మైక దృష్టిగలిగినట్టియు జితేంద్రియ ద్రష్టలగునట్టియు మహర్షులయెడ ద్వేష మారోపించి వారివచనముల నంగీకరింపక యిచ్చకువచ్చినట్లు వర్తించుచు నిచ్చకు వచ్చినట్లు వ్రాయుచు శాంతస్వభావముతో నుండెడి చండాలాదులకు రాగద్వేషాదులఁ గల్పించి సంఘమును మలినపఱచిన యెడల "సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్యచ" యను భగవద్గీతావచనముచేఁ జెప్పఁబడినట్టి నరకమే వాటిల్లును. ఇటుల బోధించెడివారు సంఘమునకుఁగాని తమయాత్మకుఁగాని యుపకారము చేసిరో నువారలని మేము తలంపము. పంచములు మనచే గౌరవింపఁబడని యెడలఁ బ్రతిసంవత్సరమును వేనవేలు క్రైస్తవాది సంఘములలోఁ జేరుచుందురు కాన మనసంఘమునకు సంఖ్యతగ్గుననియు గౌరవించి మనలోఁ జేర్చుకొనుట యుక్తమనియుఁ గొందఱు తలంతురు. అదియుఁ బొరపాటు. ఆయావర్ణములలోనుండియే సద్గతిని జెందఁదగిన పద్ధతులు చాలఁగలవు. శ్లో॥ శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్స్వనుష్ఠితాత్। స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః॥ యని శ్రీకృష్ణుఁడు చెప్పినవిధంబునఁ దన స్వధర్మము రక్షించునుగాని పరధర్మము తన కనులకు మంచిదిగాఁ గనఁబడినను దనకు విహితముకాదు. విషములోని కీటకము మఱియొకవిషములో వేసినయెడలఁ జచ్చును. నీటిలో మెదలెడి చేపను నీటినుండి వెలుపలవైచినఁ జచ్చును. మెట్టనేల నివసించెడి జంతువును నీటిలోవైచినఁ జచ్చును. ఇదియే సృష్టి స్వభావము. శాస్త్రసిద్ధము. అటులనే యైహికగౌరవమునకుఁ జాలుపడి స్వధర్మమును విడువఁదగదు ఇతరులు వీరిని మతభ్రష్టులఁ జేయుటయేకాని తమతోపాటు గౌరవింపరు. ఇది యొక్క మోసపుఁబని.

ఇట్టి మోసమునకు లోఁబడి కులక్రమాగతమైన ధర్మమును జేయతలను విడిచివైచినఁ జెడుదురని బోధించి వారివారిధర్మములలోననే నిలుపవలెను. తనపతికంటెఁ బరపురుషుఁడు సుందరుఁడని యెంచి వ్యభిచరింపఁగోరెడి యువతికిఁ బతిభక్తి యిహపరలోకసాధనమని

బోధింపవలెఁగాని పరపురుషునితో సహవాసము చేసినఁ దప్పు లేదనియు నిన్ను మా సంఘములోఁ జేర్చుకొందుమనియు బోధించుట యుక్తమా? కనుకఁ జండాలాదులయందు దయగలిగి వారికి దగుసదుపాయములు గల్పించి యుక్తినువర్ణభక్తిని దేవభక్తిని బోధించి కట్టుదిట్టములలో నుంచవలెను. కృష్యాదిజీవనులగు చండాలాదులకు విద్యగఱపుట హితసాధనము గానేరదు. విద్యకు స్వాతంత్ర్యమిచ్చు బలముగలదు. చండాలాదులకు స్వాతంత్ర్యము శాస్త్రనిషిద్ధము. వారికి సద్గతిలభించుటకు భక్తిచాలును. కనుక నిమ్నజాత్యుద్ధరణమనుపేరుతో వారికి విద్యగఱపి శాస్త్రనిషిద్ధములగు పనులలో నధికారమిచ్చి మనసంఘములోఁ జేర్పయత్నించుట కలివిలాసము. పాపహేతువు. మనము ప్రపంచములో మనెడికాల మత్యల్పము ఇట్టి కాలములో యుగాంతరములు నుండివచ్చెడి వర్ణవ్యవస్థలను ధర్మశృంఖలల నిరాటంకముగఁ ద్రెంచి వైచి మనము చెడి యొరులఁ జెఱచుట యుక్తముగాదు. ఆదిమాంధ్ర పద మేరీతిఁ జూచినను జండాలురకుఁ జెల్లఁదగినది కాదు. సంస్కృతాంధ్రగ్రంథములయందు వాడఁబడినదియుఁ గాదు. వ్యవహారసిద్ధమును గాదు. ఇట్టి వ్రాతల నుపేక్షించిన మొదలఁ గొంతకాలముగడచిన పైన వీరివ్రాతలనే యాధారము చేసికొని మే మాదిమాంధ్రులమనియు మీ రనంతరాంధ్రులనియుఁ బంచములు మనలఁ బ్రతిఘటింప వచ్చునుగాన నాకుఁ దోఁచినంతలో నిజముదెలుపనెంచి యీవ్యాసమును వ్రాసితి. దేశహితాభిలాషులగు సన్మిత్రులారా! మనసంఘములో నిట్టి దురాచారములఁ బ్రవేశపెట్టితి రేని భారతవర్షము చండాలప్రాయమై యకాలప్రళయము పొందునని యనవచ్చును. మీర లిట్టిపనుల కొడిగట్టుకొనక వర్ణాశ్రమధర్మసంరక్షణపూర్వకముగనే స్వరాజ్యప్రాప్తికై యత్నింతురుగాత. ఇట్టి సత్సంకల్పములనే "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" యను నాజ్ఞ యొసంగిన సర్వాంతర్యామియగు శ్రీకృష్ణుఁడు మీ హృదయములలో నెలకొల్పునుగాత.

శ్రీ తిరుమల క్షేత్రము.

"ఈతిరుమల క్షేత్రము చిత్తూరుజిల్లా చంద్రగిరితాలూకాయందు రేణిగుంట జంక్షను సమీపముననున్నది. ఈప్రదేశము మహాపవిత్రవంతమైన పుణ్యక్షేత్రమని భారతీయులెల్లరచే గొనియాడబడుచున్నది. కాశీవిశ్వనాథుని సందర్శించుటకు బోవునంతమంది భక్తులు తిరుపతి వెంకటేశ్వరు సందర్శింప బోవుచుందురు. వేలకువేలమంది యాత్రికులు పలుదిశలనుండి యనుదినము వచ్చుచునేయుందురు. బొంబయి గుజరాతుమున్నగు దూరదేశములనుండి గూడ భక్తులు గుంపులుగుంపులుగ వచ్చుచుందురు.

శేషాచల వేదాచల గరుడాచల, అంజనాచల; వృషభాచల నారాయణాచల, వేంకటాచల సప్తగిరి ప్రాకారాంతరాళమున వెలసిన శ్రీతిరుపతి వెంకటేశ్వరుండు భక్తులయొక్క తాలిమిని పరీక్షింపుచు వారినుచితరీతిని నాశీర్వదింపుచు నభీష్టములసిద్ధింపజేయుచుండును. మఱియు శ్రీవెంకటేశ్వరుండు శివకేశవుల యిరువురయంశల నైక్యపరిచి తదీయ సమ్మేళనమున నుద్భవించి "కలౌ వెంకటనాయకః" యనుటచే కలియుగమున కెల్ల ముఖ్య దేవతగా ప్రకాశింపుచుండుటచే శైవులకును వైష్ణవులకునుగూడ సమానముగ నారాధనీయుండై వెలసె. ఈయుభయ సమన్వయముచే తనే భక్తులసంఖ్య యపరిమితముగానుండుట సంభవించె. అదియేమి చిత్రమోగాని శ్రీ వెంకటేశ్వరుని హృదయకమలమునందు బ్రతిష్ఠింపజేసికొనిన నిశ్చలభక్తుడెట్టి దుర్బలుడైనను ఆదుర్గమమార్గము ననాయాసముగ దాటిపోగలుగును, కావుననే యెట్టిదుర్గమారణ్యనివాసియైనను వెంకటేశ్వరునెడ భక్తబృందము నిస్పృహజెందరు. మఱియు వెంకటేశ్వరుడు భక్తులపాలికల్పవృక్షమనియు, వెంకటేశ్వరుని ప్రార్థించిన నెట్టికార్యమైన సమకూరగలదనియు ప్రజలయందు ప్రబలవిశ్వాసము పాదుకొనియున్నది.

ఏనాడు ఎవ్వరీ వెంకటేశ్వరస్వామివారి కాలయాది బాహ్యడం

ఖరములనెల్ల నిర్మించి వస్తుసముదాయము చేకూర్చిరోగాని యిప్పుడు కోట్లకొలది ద్రవ్యము స్థిరచరరూపముల దేవస్థానమునకు చెందియున్నది వీనినుండి వత్సరమునకు వేలకొలదిగ నాదాయమువచ్చును. మఱియు విశ్వాసపూరితులగు భక్తులు ఆభరణరూపమునను ద్రవ్యరూపమునను సమర్పించునది దినమునకు వేయిరూప్యములకు తక్కువగాకుండును. ఇవి యన్నియుగాక అలంకృతుడై దివ్యమంగళ విగ్రహుడుగానున్నపుడును, అభిషేకమాచరించునపుడును స్వామివారిని సందర్శించుటకు భక్తులొసంగవలసిన సుంకములు గలుపుకొనిన మఱికొన్ని వేలరూప్యాయలగును. ఇంకను ఉత్సాహవంతులగు ధనికులు అర్చన మొదలగు సేవలు జేయించి మిక్కుటముగ ద్రవ్యము సమర్పించుచుందురు. అన్నియుగలసి మొత్తమునకు వేంకటేశ్వరస్వామివారికి కొన్నిలక్షలాదాయము లభించుననుటలో నతిశయోక్తి లేదు.

ఇంక వ్యయము విషయముచూచిన దేవస్థానమందు యుద్యోగులకగు జీతములును, అభిషేకాదులకగు కొలది వ్యయమునుతప్ప మఱేమియు నంతగానున్నట్లు గానుపించదు. ఈరీతిగ ప్రతిసంవత్సరమునకు స్వామివారికి కొన్నిలక్షల నికరాదాయము తేలుచుండును. ఇదియంతయు గలసి మూలధనమంతకంతకు పెరిగిపోవుచున్నది.

ఈధనమంతయు దేవస్థానాధికారియగు మహాంతు నధీనమందుండెడిది. కాని యిటీవల నొక మహాంతు దేవస్థానపక్షమున నొకఉన్నత పాఠశాలను స్థాపించెను. నీటికొళాయిలు పెట్టించెను. ఎటులైననేమి ప్రభుత్వమువారు తమస్వాధీనముచేసికొని మహాంతుని యధికారము నామమాత్రముగాజేసిధనము తమహస్తగతము గావించుకొనిరి. బొక్కసములో ధనమంతకంతకు పెరిగిపోవుచున్నది. ప్రయాణీకులకు సౌకర్యములేమియు లేవు. విశేషధనము వ్యయపరచి పలుకష్టముల పడినగాని [illegible]యాత్ర సాధ్యము గాకున్నది. పైతిరుపతియందొక్క రాత్రి పరుండుట కొకగృహము నద్దెకు దీసికొనవలయును. ప్రయాణీకులకు భోజనసౌకర్యము లేమియును లేవు. స్వామివారికి నివేదింపబడిన ప్రసా

దము విపరీతపుధరలకు విక్రయింపబడును. ఇట్టికష్టములెన్నియోగలవు. కాని నివారించువారెవ్వరు ?

స్వామివారిధనము తిరుపతి ధనాగారములో Treasury కొన్ని వేలవరహా మాత్రమే నిలువయుండును. మిగిలినదంతయు నెప్పటికప్పుడు చెన్నపురి ప్రభుత్వమువారి కోశాగారములకు బంపబడుచుండును. ఏదైనను వ్యయమునకు ధనముగావలసివచ్చినపుడు మహంతుగారు తిరుపతిలోని ప్రభుత్వనియామితుడగు కోశాధికారికి వ్రాయవలెను. అతడిష్టమైన నీయవచ్చును. ఎక్కువకావలసినపుడు చెన్నపురియందలి కోశాధికారిగూడ సమ్మతింపవలయునట. ఇట్లందరియనుమతులు పొందిగాని ధనమువినియోగించుటకు వీలులేదు. కాని యాయాయము మాత్రము దినదినము పెరిగిపోవుచుండును. గడచిన యుద్ధసమయమున ౧౬ లక్షల రూప్యములు ప్రభుత్వమువారు యుద్ధనిధికైకొనిరని తెలియుచున్నది.

ఈరీతిగ ప్రభుత్వమువారు స్వామివారి ధనమెల్ల తమస్వాధీనమందుంచుకొని యాత్రికుల సౌకర్యార్థమై వినియోగింపక కూడబెట్టుచుండుట యాలోచింపదగియున్నది. కావున భారతీయులెల్ల మేలుకొంచి యీవిషయమును గమనించి తగుప్రయత్నములు చేయవలయును. ఈగొప్ప నిక్షేపమును ప్రభుత్వమువారి హస్తగతముగాకుండ గాపాడుట సహాయనిరాకరణావలంబకుల ముఖ్యకర్తవ్యమైయున్నది. కొలదిదినములలో గాంధిమహాత్ముడు తిరుపతి సందర్శింప నున్నాడని తెలియుచున్నది.

ఆసమయముననే యాంధ్రనాయకులెల్ల మహాత్మునితో సంప్రతించి యావిషయమున తగు నుపాయమును విచారించెదరని కోరుచున్నాము.

ఒకవేళ జరిగియున్నది మార్చుట సాధ్యము కాకున్నను ఇంక ముందైనను ప్రభుత్వమువారికి చేరకుండ ప్రజానాయకులచే పాలింప

బడుచుండు స్వరాజ్యనిధికి చెందునట్లు ప్రయత్నించ వలసియుండును. యాత్రికులకెల్ల స్థితిగతుల విశదపఱచి శ్రీతిరుపతి వేంకటేశ్వరుని సమ్ముఖమున తమ మ్రొక్కుబడిధనమును ప్రభుత్వమునకు చెందు దిబ్బెములో వేయక స్వరాజ్యనిధి దిబ్బెములో వేయునట్లు బోధించవలయును. ధర్మానురక్తుడును కలియుగమునకు ప్రధాన దైవమునగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రభుత్వమువారి హస్తములనుండి తనధనము కేవలము ధర్మమూర్తియగు గాంధిమహాత్ముని యాజ్ఞానువర్తులగు ప్రజానాయకులకు స్వాధీనమయ్యేనని, కోపింపజాలడని మేము విశ్వసింపుచున్నాము

ప్రజలకుగూడ నీరహస్యము దెలిసిన స్వరాజ్యనిధికే తమ మ్రొక్కుబడిధనము నర్పించెదరుగాని తమ్మిదివరకే యనుచితముగ కష్టములో బాధింపుచున్న ప్రభుత్వమువారి కోశాగారములకు ధనమును బంపనిచ్ఛగించరని నమ్మవచ్చును

బ్రిటిషు ప్రభుత్వమువారైనను ప్రజాహితము కోరునెడల నిదివఱకు దుర్వినియోగము చేయబడుచున్నదని చెప్పి తమస్వాధీనమందుంచికొనిరిగాన నిపుడు ప్రజావిశ్వాసము సంపాదించిన నాయకోత్తములకాయధికారము సమర్పింపవలయునని తలంచుచున్నా"మను దేశాభిమాని యభిప్రాయముతో మేమేకీభవించుచున్నారము.

చీ రా ల కే సు

ఆంధ్రదేశమందలి యసహాయోద్యమావలంబులలో చీరాలగ్రామవాస్తవ్యు లగ్రేసరులన్న విషయము జగద్విదితము. వారికి మార్గప్రదర్శకుఁడై స్వకుటుంబముతోపాటు సంగతిల్లించుకొనుచు వచ్చునది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారనునదిగూడ నట్టిదే యైయున్నది. అన్వారు గవర్నమెంటువారి యధీనములోనున్న మునిసిపాలిటీవారి కిండ్లపన్నుల నిచ్చుటకిష్టములేక తద్గ్రామమే వదలిపెట్టి కొంతదూరములోనున్న సిస్తుకట్టిన బంజెరుభూములలో పాకాలు వేసికొని వనవాసముం

జేయుచున్నవారు. అట్టిచో దరిద్రులకుఁ దద్వ్యయధనము తత్తత్ఫలం
బులనుండి తానార్జించుకొనివచ్చి యిచ్చుటకంటె గోపాలకృష్ణయ్య
గారి తత్కుటుంబిత్వమునుగూర్చి యేమి వ్రాయవలెను. శ్రీరాముని
సీతాన్వేషణ రావణసంహారములలో నాంజనేయుఁడువలె మహా
త్ముని స్వరాజ్యసంపాదనోద్యమములో గోపాలకృష్ణయ్యగారు పనిసే
యుచున్నవారు. తదుపదిష్టమార్గసంచారులగు చీరాలజనులలోఁ బ్రి
కృతము కొంతమందిపైఁ బన్నులీయనందులకుఁ బ్రభుత్వమువారు రొక
యభియోగము మోపి యందఱికిని బట్టుదలవారంట్లు పంపియుండిరి.
వారంట్లకు భయపడి పన్నులు చెల్లింతురను నుద్దేశముతోఁ గాఁబోలు
వారట్లు చేసిరి కాని యా దృఢధైర్యుఁడగు గోపాలకృష్ణయ్యగారి యధీనము
లోనున్న యవ్వార లించుకయుఁ జలింపక యన్యాయస్థానమునకు
నడచిరి. ఈనెల 8 వ తేదియైన విచారణదివసమున సగోపాలకృష్ణులై
చనుదెంచిన తజ్జనులను గుంటూరుపురవాసు లెదుర్కొని మహోత్స
వముతోడను దేవతాభజనముతోడను దీసికొనిపోవుచుండె. సన్యాయనికా
కరణమందుఁగల వారిపట్టుదలను వ్యక్తీకరించుచున్నది. ఆన్యాయాధి
కారి విమర్శించి వారికి జరిమానావిధించెనుగాని వారయ్యది చెల్లిం
పక జైలునకు వెళ్ళుటకే సంసిద్ధులైరి. అయినను వారిని గారాగృహము
నకుఁ బంపక మరల సమనులుచేసి పిలిపించుకొందుమని పూచీకత్తుల
నైనను దీసికొనక వదలివేసిరి. ముద్దయిలు జైలునకుఁబోవుటకు సం
సిద్ధులమైయుంటిమని చెప్పుచున్నను నిట్లువదలుటలోఁగల యుద్దేశ
మేమియో బోధపడకున్నది.

ఆదినము సాయంకాలమున నాచీరాలవాసుల కూరేగింపుఁ జేసి
గుంటూరులోఁ బెద్దసభ జేసిరి. అం దాంధ్రదేశనాయకాగ్రేసరులగు
కొండ వెంకటప్పయ్యగారును దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారును
ప్రస్తుత ప్రభుత్వవిధానములను బహుతీవ్రముగా ఖండించిరి. అపస్వ
రములేని తగుమాత్రపు రాగముతో నపశబ్దరహితముగ ననేకసంస్కృ

తశ్లోకములం జదివి యున్నారు. ఇది చెప్పను ప్రస్తావోచితమైన బహువిషయముల వెల్లడించుచు అతిధైర్యస్థైర్యములతో నాధునిక పరిపాలనపద్ధతుల విమర్శింపుచు గోపాలకృష్ణయ్యగారు చెప్పినయుపన్యాసమును వినినట్లు జను లెవ్వరియుపన్యాసమును వినరని తలంచెద. ఎంత ప్రొద్దుపోయినను సభనుండి యింటికేగుదమను సంకల్పము జనించక పోగా నుపన్యాసము చాలించునేమో యని విచారమే సూచించుచునుటకంటె శ్రోతల కయ్యుపన్యాసమందుగలిగిన యభిరుచి వర్ణింపనలవిగాదు. రెండు మూడుదినములు వీరియుపన్యాసము విన్నచో జను లద్దే పూరితులై వారితోపాటు దేశసేవకు బయలుదేరగలరని నా నమ్మకము.

వందేమాతరం

స్వరాజ్యరథోత్సవము.

(బ్రహ్మశ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంతకవిగారు)

[పై పేరుతో ముందు వెలువడనున్న గ్రంథమునందలి కొన్ని మాదిరిపద్యములు]

మ॥ జతసంబై యరుదెంచుచున్నది స్వరాజ్యస్యందనం బెక్కి భా
రతధాత్రీశ్వరి, విశ్వయాపిణి, జగత్ప్రీత్యర్థము ద్విజయ
ప్రతిరావోరు ఘుమఘుమాయితదిశాప్రస్ఫూర్తిగా, మాలిసం
యుతహస్తాంబుజులై, భజంచుటకు రండో భారతీయప్రజల్!

శా॥ దాటెన్ నాగపురీముఖప్రబలరథ్యావాటికల్ గ్రామసం
ఘాటంబుం దరిజేరెం దేవి, విజయాంకస్ఫోరకంబైన ఘం
టాటంకారము మ్రోగుచున్నయది, రాటంబల్లదే కేతనం
బాటోపించె, రథాగ్రసీమం జనుదెం డాంధ్రావనీ బాంధవుల్!

శా॥ దాదాగోఖుల లోకమాన్యులమరత్వంబొందియున్ బాంధవ
ప్రాదుర్భావముతో నభంబున విమానారూఢులై, విశ్వధా
త్రీదేవిం దరిసించి, నించిరతిభక్తిం దివ్యగంగాంబువుం
బాదార్ఘ్యంబునొసంగి, నందనవనీమందారపుందామముల్॥

సీ॥ ఎందేగి తిందాక నెటఁజరించితటంచు నన్యోన్యసంచార మడుగువారు
సంచారములలోని మంచిచెడ్డల నెల్ల మిగులవిచారించి నగెడివారు
ధర్మశాస్త్రస్థ తత్త్వవిషయంబులగుఱించి వివాదంబు జరుపువారు
వృద్ధజనప్రజవృతసభం గూర్చుండి తడవు పురాణము ల్చదువువారు
స్మృతులఁగల సందియంబులం దెలియఁగోరి యరిగి విద్వజ్జనంబుల నడుగువారు
నైనయాబ్రాహ్మణులఁజూచివారినవినయమొసక మెసఁగంగఁ గేల్మోడ్చి యిట్టులనియె,
ఆ॥ "నాకుబుద్ధిపుట్టె నో కుంభినీదైవతంబులార! వినుఁడు దానితెఱఁగు,
గట్టువిల్తునకును గట్టింపఁదలఁచితి దేవళంబొకండు దీర్ఘముగను, ౪౭౬
శా॥ మాపుండ్రోక్తిఁ దీ యుక్తమైనస్థల మోక్షోణీసురుల్! మీరునా
కీపుణ్యంబును గట్టుకొండు గిరిజాధీశుం బ్రతిష్ఠింతునం,
దాపద్బాంధవుఁ డాతఁడందఱకుఁ బుష్పాదు ల్సమర్పించుచున్
రేపున్ మాపును బూజసేయుదము పూర్తింజెంద నిష్టార్థముల్" ౪౭౭
వ॥ అనియిట్లుతెలుంగున ననేకపర్యాయమ్ము లత్యంద్రితుండై యడిగినను ౪౭౮
కం॥ వారియన కచ్యుతయున కెల్లరుఁ బ్రాగ్ధాత్మకార్యలగ్నులగుచు న
త్తఱి నగ్గలమగుక్రుధ నందఱికినివినవచ్చురీతి నతఁ డిట్లనియెన్, ౪౭౯
కం॥ "ధనమును విద్యయు సత్కులజననము గర్వాంధులైనజనులకు మదసం
జనకంబులగును,నవిసజ్జనులకు దమజనకమగును జగమున నరయన్, ౪౮౦
కం॥ ఆమూడును మీయెడ నుద్దామమదప్రాపకములు, తద్ధేతువునన్
మీమాదిరి విపరీతుల మీవంశంబులఁబుట్టి మెలఁగెద రింకన్, ౪౮౧
కం॥ సతతంబీపురిఁ దండ్రులె సుతులయెడను స్నేహమెడలి చూపట్టెద,రిం
కితరులగు జ్ఞాతిబంధుల స్థితినింగుఱియించి యేమిచెప్పఁగవలెనున్" ౪౮౨
కం॥ అనియాగతి శపియించెను మునివర్యుఁడు బ్రాహ్మణోత్తముల నందఱఁదా?
మును పే దుర్వాసుం డాతని నవమానించిరట్లు తత్పురిపౌరుల్, ౪౮౩
ఉ॥ శాపమొసంగియిట్లు మునిచంద్రముఁ డచ్చటినుండియేగ నా
బాపలలో సుశీలుఁడనుపండితుఁడాగమవేది వృద్ధుఁడో
తాపస! "యుండుముండుమని తత్క్షణమాతనిఁ గూడఁబోయి యా
కోపముదీఱఁ బాదములకుం బ్రణమిల్లి సభక్తి నిట్లనున్, ౪౮౪
ఆ॥ "మానుకీనమైన మనవిని విని క్షమింపంగవలయు నార్య! బ్రాహ్మణులను,
జదువుచుండిరిచట స్వాధ్యాయమును వీర లదియ కతము మాటలాడమికిని, ౪౮౫

కం॥ ఉచ్చైర్ఘోషంబుతో వేదోచ్చారణ సేయుచుండ నోరుల మృదూక్తుల్
చొచ్చునొకో శ్రవణంబుల సచ్చరితా! యిట్లు నీవు శాపము నీయన్, ౯౬

కం॥ మిగిలిన కార్యంబునకై తగవంబని యేమి యింక వాచంయమి! యా
భగవంతుండగు శివునకుఁ దగు నాలయమును రచింపు స్థలమిచ్చెద నేన్" ౯౭

కం॥ అని యిట్లు పలుకుటయు నమ్ముని దుర్వాసుండు భరితమోదుండై యా
తనికి మహీదానంబున కనువగు మంగళములొసఁగి యటు తను వాతన్ ౯౮

కం॥ ఆమహీదేవుఁడు చూపిన భూమిం గట్టించెఁ జాలఁ బొడువుగ గుడియొం,
డామీఁద సకలమును విని యామహీసురులందఱును దురాగ్రహవశులై ౯౯

వ॥ సుశీలుం గనుంగొని "నమ్ము శాపగ్రస్తులం జేసిన యమ్మహాపాపికి శివాలయ నిర్మాణార్థమై స్థలం బొసంగితివి కావున నిన్ను బహిష్కరించితి, మీవు సుశీలుండ వైనను నిది మొదలు దుశ్శీలుండను పేరం బిలువంబడియెదు, దోసకారియగు నీతాపసుం డు కట్టించు శివాలయంబు నూఱేండ్లకైనను బూర్తిగాకయుండెడు, లోకంబునఁ గీర్తి మంతులఁ గీర్తించుటఁ గలదు కాని కుచ్చితులకు నట్టివారిం గన్నవారికిని గీర్తి సున్న యయ్యెడు, నీశివాలయంబును నీతోడిపాటుగా దుశ్శీలసంజ్ఞంబై పూర్తిం జెందక నామ మాత్రావశిష్టంబై యుండు, మావంశస్థులనందఱను బరస్పరస్నేహవినిర్ముక్తులుగను మద త్రయపరివృతులుగను శపించినకతంబున నిష్పాపాత్ముం డెంతతపించినను నది సంతు యంబొందుచుండెను" నని వక్కాణించి కోపసంరక్తలోచనులగు నాబ్రాహ్మణులు దుశ్శీలుం బరిత్యజించి స్వపురప్రవిష్టులగుటయు నాదుశ్శీలుండును దొల్లి దేవశర్మ విధం బునఁ బురబాహ్యంబున గృహంబు నిర్మించుకొనియుండె, నతనియన్వయంబునఁ బుట్టిన వారును బురవాసులచే సర్వకార్యంబులయందును బహిష్కరింపఁబడియుండుచుండి, రట్లు లాద్విజాతులు ప్రతిశాపం బిచ్చిరి యేగుటయును దుర్వాసుండు కోపఘూర్ణితలోచ నుండగుచు దుశ్శీలుం జూచి యిట్లనియె, ౧౦౦

తే॥ "ఏ నథర్వణమంత్రంబు లెల్ల సిద్ధిచేసికొనియుంటి, నయ్యవి శీఘ్రముగను
శత్రుసంహారమొనరింప శక్తము, లటుగానఁ దద్వేదమంత్రపత్రికాస్త్రిసండి. ౧౦౧

వ॥ పఠుకక్షీయమంతంబగు నీపురంబంతయుం బాడొనరింతు" నని యిట్లు పలుకు టయు దుశ్శీలుం డిట్లనియె, ౧౦౨

తే॥ "తగదు బ్రాహ్మణసమయమై దారుణంబుఁ బనియొనర్పుటయందు లో బ్రాహ్మణునకుఁ
దిట్టినం గొట్టినను భూమిదేవనివహ పూజనీయమ స్వర్గాభిలాషులకును, ౧౦౩

కం॥ నిర్జించి బ్రాహ్మణుల యశమార్జింపఁగవలయునని యత్నించెడి యా
దుర్జనుఁడు సంతతంబును భర్జితుఁడగు రౌరవాది బహునరకములన్, ౫౦౪
కం॥ సురలోకంబున నెవ్వఁడు స్థిరవాసము సేయుటకుఁ జింతించెను న
న్నరుఁడు ధరాసురవర్యులుజరిపెడి యవమానములను సైఁపఁగవలయున్, ౫౦౫
తే॥ ఈద్విజన్మల క్షేత్రమునందె వసించి మంత్రసిద్ధినిబడసితి మహిమనీవు,
తద్వినాశంబు నీక నేవిధమునఁజేసెనో యొకండుక యోజింపు మౌనీంద్ర!
ఆ॥ బ్రహ్మహత్యఁజేసి భగ్నవ్రతుండయి కనకమును హరించి కల్లుద్రావి
శుద్ధుఁడగు నరుండు క్షోణిఁ బ్రాయశ్చిత్తమునఁ, గృతఘ్నుఁ డట్లు కనఁడు శుద్ధి,
తే॥ కాన నీ క్షేత్రమందునఁ గాఁపురంబుచేయువారలయెడఁ గినుక చెందఁదగదు,
పాపయినను గ్రహించియో తాపసేంద్ర! యొనయు మోరిమి, యటువంటిదెడియుఁగాదు"

వ॥ అని యిట్లు ప్రార్థింపుటయు నమ్ముని యందుల నురరీకరించి శాపంబొనరిం
చుచు నా క్షేత్రంబునన చిరకాలంబు వసియించి దేవతలకైనను బొందశక్యముగాని సిద్ధిం
బొందె, దుశ్శీలాఖ్యంబగు తచ్ఛివాలయంబును లోకంబునఁ బేరువడసి దర్శనమాత్రంబున
నరులపాపంబులం బోఁద్రోలుచుండెఁ, దన్మధ్యగతంబగు లింగంబును శుక్లాష్టమీశివసం
బున వీక్షించి ధ్యానించిననరుండు నరకంబును వీక్షింపకుండెను, మఱియును ౫౦౯

ధుంధుమారేశ్వర మాహాత్మ్యము

ఆ॥ అంద ధుంధుమారుఁడను భూమిపాలుండు రక్షచయము శోధ రాణ నొక్క
యాలయంబుగట్టి యందున శివలింగమును బ్రతిష్ఠచేసి ముక్తుఁడయ్యె, ౫౧౦
కం॥ అట దద్ధరణీకాంతుఁడు కుటజంబొక డేరుపఱచి ఘోరతపం బ
చ్చటఁజేసెఁ దన్మహత్త్వము నిటలాక్షుఁడు లింగమందు సిచ్చలు నిలువన్, ౫౧౧
ఆ॥ తచ్ఛివాలయంబు దాపునఁ ద్రవ్వింపఁబడియె నొక్క దిగుడు బావి కూడ,
స్వచ్ఛసలిలపూర్ణమై యది శోభించు మేటితీర్థములకు సాటి యగుచు, ౫౧౨
ఆ॥ అచట జలకమాడి యాధుంధుమారేశుఁ బూజచేయఁగలుగు పుణ్యమతులు
కాంచ రెన్నటికిని గాలునిపురిలోని దుర్గమంబులైన దుర్గతులను" ౫౧౩
కం॥ అనియిట్లు వచించుటయును మునులు వగిరి "ధుంధుమారభూవల్లభుఁడే
జననంబునఁ బొడమెను, దద్ఘనుఁడెప్పుడు తపమొనర్చెఁ దత్స్థలి" యనుచున్. ౫౧౪
శా॥ మాతుండిట్లనునంత నమ్మునులతో "సూర్యాన్వయంబందు సం
భూతుం డాబృహదశ్వుఁ,డికుట్టవలయాఖ్యుం డమ్మహీజానికిన్

జాతుండై మరుజాంగలంబునను రక్షశ్రేష్ఠుండౌ ధుంధు ని
ర్భీతిం దునుమఁగ నతఁడు ధుంధుమారుండను పేరు పొందెఁ బ్రఖ్యాతముగన్, ౧౧౫

కం॥ ఆతఁడు వార్ధక్యంబునఁ బ్రాతచమత్కారపురికిఁ బఱతెంచి యటన్
ఖ్యాతంబగు తపమొనరిచి భూతేశుం బూజసేసెఁ బుష్పాంజలులన్, ౧౧౬

వ॥ అత్యున్నతంబగు నాలయంబొండు గట్టించి యందు శివలింగప్రతిష్ఠ గావించి యట్లు పూజించుటయు మహాదేవుండు వృషభారూఢుండై గౌరీసహితంబుగఁ బ్రత్యక్షుండయి ౧౧౭

క॥ "వరములొసంగెదఁ గోరుము నరనాయక! యెన్నియేని" నా నతఁ డో హరా!
పురహర! యీ లింగంబున నిరతంబును నుండవలయు నీ" వనియనియెన్, ౧౧౮

వ॥ అనియిట్లు విన్నవించుకొనుటయు నమ్మహేశ్వరుండు ౧౧౯

తే॥ చైత్రశుక్లచతుర్దశి జనవరేణ్య! యుమనుగూడి సదాయిందు నుందు నేను,
ఇచటి నడబావి నీరాడి యెవఁడు నన్నుఁ బూజితుం జేయు వాఁడు మత్పురివసించు',

ఆ॥ అనుచునిట్లు పల్కి యంబికాపతి యదర్శనము నొందుటయును క్ష్మావిభుండు
తత్స్థలంబునందు తపమాచరించుచు నుండియుండె మోక్షమొందెఁ దుదను, ౧౨౦

—యయాతీశ్వర మాహాత్మ్యము.—

వ॥ ఆ ధుంధుమారేశ్వరున కుదగ్భాగంబున యయాతిమహీపతిచేతను నాతని నాతులగు దేవయానాశర్మిష్ఠలచేతను బ్రతిష్ఠింపఁబడి సర్వకామఫలదంబులగు లింగంబులు నలరారెను, నయ్యయాతి యఖిలభోగంబులు ననుభవించి తృప్తుండై యప్పుడు కుమారునకు రాజ్యంబును యౌవనంబును నప్పగించి యతనిశరీరంబునుండి ముసలితనంబుం గైకొని మార్కండేయుని దర్శించి "సకలతీర్థంబులలోనను సకలక్షేత్రంబులలోనను బ్రధానంబును బవిత్రంబును నగునది యెయ్యది" యని ప్రశ్నించుటయు నమ్ముని వర్యుం డిట్లనియె, ౧౨౨

తే॥ క్షేత్రములనెల్ల ముఖ్యమై చెలఁగుచుండు శ్రీచమత్కారపురవర క్షేత్ర మిప్పుడు,
దేవనదిముఖ్యగా సర్వతీర్థములును దాన నేయుండ నిఁక నేమితక్క వచట ౧౨౩

చం॥ స్వయముగ వచ్చియుందురట శంకరుఁ దొట్టి సమస్తదేవతల్,
నియమముతోడ నొండుకడ నిల్చి యొకబ్దము చేయ సిద్ధియౌ
నయ మట నొక్కనాఁటికె రయంబున సిద్ధినిబొందుఁ గాన నో
నయవిద! వేగ నేగుము, ఘనంబుగఁ జేయుము తపంబు నచ్చటన్, ౧౨౪

కం॥ తత్తపము పేర్మి యమ్మచ్చిత్తమునం దలఁచుకొనిన శ్రేష్ఠ పదంబుల్
చొత్తువు యయాతిభూవరసత్తమ! నీ కూర్చునట్టి చానలతోడన్, ౨౫
తే॥ బండరాయొక్కటి పోఁబడి రెండుమూళ్ళ *దచట వైవంగఁబడియె మున్న జునిచేత,
నన్వహంబు ననంతామరాళి కూడుచుండి సత్కర్మములఁ దీర్చుచుండుటకయి'' ౨౬
కం॥ అనవిని నహుషాపత్యము చనియెఁజమత్కారపురికి సహాభార్యుండై,
చని శివలింగస్థాపన మొనరిచి యత్యంతభక్తియుక్తిని గొలిచెన్, ౨౭
ఉ॥ అంతటఁ దత్ప్రభావమున నంగనలుం జను దేర వెంట ని
శ్చింత విమానమెక్కి తను జేరి నుతింపఁగఁ జారణౌఘ మ
త్యంతముఁ బాడ గిన్నరులు నద్దతిబాహితసంచయంబుతో
నెంతయు స్పర్ధమానుఁడయి యేగె దివంబున కర్కసుప్రభన్'' ౨౮

—చిత్రశిలామాహాత్మ్యము—

కం॥ అనినవిని ఋషీశ్వరు లోయనఘ! మహాశిలను బూర్వ మజుఁ డిచ్చట నె
ప్పనికై స్థాపనఁజేసెనో విన వేడుక యయ్యెఁ జెప్పవే'' యని యనుడున్ ౨౯
ఉ॥ సూతుఁడు తన్ముఖాబ్జముల జూడ్కినిగుడ్చి ''మునీంద్రులార! సం
ప్రీతి వచింతు మీరు ననుఁ బృచ్ఛయొనర్చిన దాలకింపుఁడా
ధాత స్వకీయలోకమునఁ దా వసియించుచునుండి యొక్కచోఁ
జేతము తీర్థయాత్రయెడఁ జేరుటయుం దనలోన నిట్లనున్, ౩౦
తే॥ ''ఒక్క నా పేరఁదక్క నా తక్కు దైవతముల పేరటఁ దీర్థము ల్ధాత్రిఁ గలవు,
కాన నా పేరఁగూడ నొక్క పృథుతీర్థ ముండఁజేసెద నిది మొదలుర్వి నేను, ౩౧
తే॥ మూడు వేళల భూలోకమునకుఁ బోయి సాంధ్యకృత్యంబు లేనాఁడు జరుపుకొందు,
నటు శుభావహమైనట్టి యన్యధర్మకర్మములఁగూడఁ జేతు నాకడన నేను, ౩౨
కం॥ ముక్కంటిమొదలుగాఁగల తక్కటి దేవతలుగూడ తజ్జగమునకే
యొక్కాలంబును బోవుచుఁ జక్కఁగ నెఱవేర్చుకొందురు సత్కర్మములన్, ౩౩
తే॥ లేదు సత్కర్మములఁ జేయ లేశమేని నివమునం దధికారంబు దేవతలకు,
నచటఁ దత్కర్మఫలముల ననుభవింపవలసినదె కాని చేయంగ వలను పడదు, ౩౪
కం॥ కావున నీశిలఁ బుడమికిఁ బోవిడుతుఁ ద్రిసంధ్యలందుఁ బోవుచు సరిగన్
యావదనుష్ఠానంబుల సావధిఁ జేసికొనుచుండ నఖిలనిలింపుల్'' ౩౫

కం॥ ఏవంవిధముగ ననుఁగొని యావిధి విస్తీర్ణతమము నాసవరోగ్యం
బై వెలయునట్టి యుపలను గావలయునటంచు విడిచె క్ష్మాస్థలిఁ బడఁగన్, ౫౩౬

వ॥ అట్లువిడుచుటయు సర్వరత్నమయంబగు నప్పాషాణాయి సర్వక్షేత్రమహోదయంబగు చమత్కారపురక్షేత్రంబునంబడియె, నంతఁ బితామహుం డుర్వీతలంబున కవతరించి సర్వతీర్థసమన్వితంబగు నాక్షేత్రంబుం బ్రవేశించి పవిత్రప్రదేశంబునంబడి యున్న బండందిలకించి యానందపరవశుండై ౫౩౭

తే॥ "అహహ! నావంటిధన్యుఁ డెందైనఁగలఁడె, యఖిలతీర్థమయంబగునట్టి క్షేత్ర
మందుఁ బడినది నేవైచినట్టిబండ," యనుచునుప్పొంగి యగ్గలం బాత్మలోన, ౫౩౮

చం॥ సలిలములేక సత్క్రియలు సాగమి నచ్ఛజలప్రపూర్ణమై
చెలఁగుహ్రదంబునొక్కటి రచింపఁగనెంచి సరస్వతీనదిన్
దలఁచుడు మానవాధములఁ దాఁకుట కిష్టములేనిదై రసా
తలమునఁ బాఱుచున్న యది ధాత్రిఁ బగుల్చుచువచ్చి తచ్ఛిలన్ ౫౩౯

ఉ॥ నిర్మలమైనయట్టి తననీటను క్షాళనఁజేసి యంతరున్
భర్మమయాఖిలాభరణభాసుర విగ్రహయౌచు "దేవ! నన్
గూర్మిఁ దలంపనుండినపను ల్నెలవిమ్మనిభక్తిఁ బల్కె స
త్కర్మపరాయణుండయిన తచ్చతురాననుఁ డాపెకిట్లనున్, ౫౪౦

కం॥ భవదీయంబగుజలముల సవిధినొనర్పంగ నేఁ ద్రిసంధ్యావిధులన్
నివసింపవలయు నీశిలసవిధంబునయందునీవు సంతతము పుత్రీ! ౫౪౧

తే॥ అట్లు నీనిరముల నానునట్టివారు సురవరాలభ్యసిద్ధిని బొరయఁగల్గు, ర
టంచుఁబలుక సరస్వతి యాజ్ఞయోను కేతమునుభక్తి గేల్మోడ్చి యిట్టులనియె,

తే॥ "ఏను గన్నియఁ, బాతాళ పురవుగాను మానవస్పర్శశంకమై మహీతలమున
కరుగుదేరంగ మది భీతిఁందుమంటి, శ్రీమదాజ్ఞయు నన్యథా చేయఁదగదు,

తే॥ ఇద్దియంతయు నారాజించి యెద్దినీకు యుక్తమనితోఁప నటుచేయుమో" విరించి!
యనివచించుటయును జతురాననుండుపట్టిఁ బొడఁగాంచి మతియుఁదా నిట్టులనియె,

ఆ॥ "ఎట్టిమానవునకు నేని యగమ్యమా పెనుహ్రదంబునొకటి తనయ! యిపుడ
యీప్రదేశమునను నేఁ గల్పనము సేతు నీనిమిత్తముగను నిశ్చయముగ, ౫౪౫

కం॥ అమ్మడుగులోననుండుము సమ్మతితో" ననుచునిట్లు సరసిజభవుఁ డ
ద్దామ్మగు నొకపెద్దహ్రదము రయమ్మున నటఁ ద్రవ్వుటయును నన్నది యంతన్ ౫౪౬

క॥ దాన నివాసము సేయుంబూనుడు నిజవిమవిదగ్ధభూప్రజనుగు కుం
భీనసగణముం గనుగొని యానతినజుఁ డవిధమున నాజ్ఞాపించెన్, ౫౪౬

చం॥ "మనుజు లోకఘ్నుగూడఁ గృతమజ్జనకృత్యులు గాకయుండున
ట్లనవరతంబు నిమ్నగనునందు వసింపుఁడు సాములార! మీ"
రనియిటు లాజ్ఞయిచ్చి యజుఁ డచ్చటఁ జిత్రిశిలన్ సరస్వతీ
ధుని నెలకొల్పి సంతసముతోఁ జనియెన్ నిజలోక మొయ్యనన్, ౫౪౭

వ॥ అంత ౫౪౮

క॥ విమవిద్యానిధి మంకణఋషివరుఁ డందందుఁదిరిగి యాక్షేత్రమునన్
విషధరసంరక్షితమును ఝషముఖజలజంతునికరసంబాధితమున్

తే॥ అయినయట్టిమడుగునందు దిగుటయుఁ జుట్టుకొనియె దందశూకగణము
బద్ధుఁడయ్యునతఁడు పన్నగంబులఁబట్టి నిర్విషములఁజేసి గర్వముడిపె,

చం॥ మఱియును దన్మహర్షి కృతమజ్జనుఁడై పితృతర్పణంబులన్
జరిపి జలంబునుండి కడుసంతసమొప్పగఁ నిర్గమించి యో
ధరణిసురేంద్రులార! యొకదర్భగ్రహించుడుఁ దత్కరాగ్రము
చ్చెరువునుగూర్చుచున్ రయము చీలుపఁగాబడె నేమిచెప్పుదున్, ౫౫౧

తే॥ అంత నగ్గాయముననుండి యగ్గలముగ శాకరసమూఱుటయుఁ జూచి షణ్ముఖుండు
సిద్ధుఁడైతినటంచుఁ దచ్చిత్రశిలను నిలిచి సలుపంగఁదొడగెను నృత్య మెలమి

ఆ॥ అమునీశుఁ డాటయాడుకొలందిని నాడెఁ దానుగూడ నఖిలజగము,
మఱియువినుఁడు తచ్చమత్కారగపురమెల్ల బహువిధంబులుగను భగ్నమయ్యె,

క॥ మడిసిరి బ్రాహ్మణవర్యులు, పడియెం బ్రాసాదములును బహుసంఖ్యము, ల
వ్యతువున హాహాకారము కడువినఁబడె నేస్థలమ్ముఁ గనుగొనఁజనినన్, ౫౫౫

తే॥ అంత వేలుపులెల్లరు నతనివృత్తి మాత్రుణముచేసి వారింపనెంచి దాని
వృషభవాహానుచెంతకు వేగనరిగి యెరఁగి యంజలిఘటియించి యిట్టులనిరి,

ఆ॥ "తాండవించునట్టి తన్మునిచేయంగఁ దాండవించె నీయఖండజగము,
కాన నెట్టులేని దీని నిషేధింపవలయు నీవ యొరులవశముగాదు" ౫౫౬

చం॥ అనియిటువిన్నవించుటయు నక్కఱకంతుఁడు బ్రాహ్మణాకృతిన్
జనియతఁడున్న తావునకు "సంయమి! యేటికినాటయాడె దీ
యనువునఁ జెప్పు"మన్న నతఁ డాశశిమౌళికి నాత్మహస్తమె
య్యనఁ బయికెత్తిచూపె ప్రవదద్భుతశాకరసప్రశస్తమున్, ౫౫౭

వ॥ అట్లు చూపి ౫౫౯

ఆ॥ "రుధిరమయ్యును మేను, రూఢమిత్త్రి, దట్లు శాకాకరసము కరమునుండి,
కాన సిద్ధుఁడైతి నేనని యానందవశుఁ డిట్లు లాడుచుఁ బిలచె" ౫౬౦

వ॥ అనియిట్లు పలుకుచుండునెడ నరపదిమోములవేలు ప్రాంతాంగుష్ఠాగ్రం
బుచే నంగుష్ఠాగ్రంబునఁ బాడనంబొనరించినఁ దత్క్షణంబ యా వ్రేలినుండి, హిమస్ఫటిక
సన్నిభంబైన భస్మంబుదయించి మహాశ్చర్యంబు గలిగించె, నంత నాభుజంగభూషణుం డా
గాంచి యుమాకాంతుం డిట్లనియె, ౫౬౧

తే॥ "వ్రేలితోడను బొట్టనవ్రేలి పైనఁగొట్ట నుదయించె భస్మం బిదెట్టులయ్య?
నేను నీమాదిరి నాటాడ నేర్చనైతిఁ దెయ్యి తెకతకయంచు సుధీవరేణ్య! ౫౬౨

చం॥ విరమణ సేయుమింక ద్విజ! వేడుకనంత్యమునుండి నీవు, భూ
సురుఁడయి యాటపాటలను జొచ్చి చరించిన నిట్టి యు
ద్ధురతపముల్ నశించు"నని ధూర్జటిపల్కుడు సిగ్గునొందితా
విరమితలాస్యుఁడౌచుఁ బృథివీవిబుధుండు తదంఘ్రిపద్మముల్ ౫౬౩

ఆ॥ ఫాలతలము సోఁక బహువారములు మ్రొక్కి హరునికన్న నిన్న నన్యుఁగాఁగఁ
దలఁపఁగాన నాదు తపము వ్యర్థముగాని యట్లనుగ్రహింపనగు మహాత్మ! " ౫౬౪

వ॥ అని ప్రార్థించుటయు నమ్మహాదేవుం డిట్లనియె, ౫౬౫

ఆ॥ "తావకీనమైన తపము నాదయ పేర్మిఁ బెంపునొందుఁగాక పృథివిదేవ!
యీప్రదేశమునన యేను నీతోడ సర్వదా వసింతు సమ్మదమున, ౫౬౬

శా॥ ఆనందాంబుధి నోలలాడుచును నన్నర్థించితీవందుచే
నానందేశ్వరుఁడంచు ఖ్యాతుఁడయి యిందావాసముం జేసెదన్,
సానందంబుగఁ జేయఁగాఁబడిన నాట్యంబేని దానంబుగా
నానందాఖ్యఁ జెలంగు నీపురియుఁ దా నాచంద్రతారార్కమున్" ౫౬౭

చం॥ అని సెలవిచ్చి శూలి రజతాద్రికి నేగుడు మంకణాఖ్య త
న్మునివరుఁ డందయుండెఁ దపముం బొనరించుచు, నంతఁ బన్నగా
శనములు తన్మహీసురునిసన్నిధిఁ జేరి నమస్కరించి యి
ట్లనియె "మహాత్మ నిర్విషములైతిమి నీవిషవిద్య పెంపునన్, ౫౬౮

ఆ॥ కాన మాకు మగల గరళంబు గలుగ నట్లీవనుగ్రహింపవే మునీంద్ర"
యనివచించుటయును నాతాపసుఁడు వాని నీక్షణంబొనర్చి యిట్లనియె,

ప్రధానపోషకులు.

1 శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు.

2 రాజా బెల్లపురవల వెంకటరాఘవేంద్రరావు బహద్దూర్,
జాగీరుదారుగారు, నవాబుపేట.

3 బాకరాజు పరాంకుశరావు దేశముఖుగారు, యాడవరం.

—:o:—

ఈనెల సొమ్ము చెల్లించిన చందాదారులు.

౧ ఎల్లేపెద్ది సాంబశివశాస్త్రిగారు-జిల్లాకోర్టువకీలు-గుంటూరు

౨ మైలవరం కృష్ణమూర్తిగారు-కంట్రాక్టరు-ఏలూరు

౩ భువనగిరి కోదండపాణిగారు-సబ్రిజిష్ట్రారు-సత్తెనపల్లి

౪ వేలమూరి వెంకటసుబ్బారావుగారు-డిస్ట్రిక్టు మున్సిఫ్ ఆస్కా

౫ హేమాద్రి వెంకటప్పయ్యగారు-కంట్రాక్టరు ఏజెంటు-బెజవాడ

౬ కే. పద్మనాభయ్య గారు-తరిగొప్పుల

౭ కొండాభోగి భూషణరావుగారు-చినకొండ్రుపాడు.

౮ బొడ్డపాటి వెంకటప్పయ్యగారు-వకీలు, బెజవాడ.

౯ పెద్దిభట్ల కృష్ణమూర్తిగారు-కలెక్టరాఫీసు, గుంటూరు

౧౦ ఆర్. శంకరసుబ్బయ్యగారు-బి.ఏ., ఎల్ టి., మదరాసు

౧౧ పిల్లలమర్రి రామమూర్తిగారు-గుంటూరు.

౧౨ పంచాంగ్ముల సుబ్రహ్మణ్యముగారు-చావలి.

అభినవసరస్వతి

పత్రికాధిపతి :—జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇదియొక మాసపత్రిక, ఇందు ప్రాచీన నవీనాంధ్ర ప్రబంధములును, నాటకములును, విమర్శనములును, విద్యావిషయిక మతవిషయిక వ్యాసములును ప్రకటింపఁబడును. ప్రాజ్ఞసమ్మతములగు తాత్కాలిక వ్యాసములవలనఁగలుగు నానందముగాక చందాదారులకు సం॥కు 2-3 అపూర్వగ్రంథములు లభించును. చందా సం॥ 1కి రు 3-0-0

మా కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	అల్లయాచార్యవిజయము	...	...	0	4	0
2	కరణికోద్ధారిణి [పూరి వీరభద్రకవి]	...	...	0	4	0
3	వాసంతికాపరిణయ నాటకము	...	...	0	4	0
4	కంసవధ నాటకము	...	...	0	8	0
5	చమత్కారమంజరి [సింహాద్రి వెంకటాచార్యులు]		...	0	4	0
6	విరూపాక్షపీఠగురుపరంపర	...	...	0	2	0
7	నీతిగీతులు [సుమతిశతకమునకు సంస్కృతము]		...	0	2	0
8	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		...	0	2	0
9	విగ్రహారాధనఖండనఖండనము	...	...	0	4	0
10	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము [పత్రికాధిపతి]		...	0	4	0
11	సంగదోషము	...	...	0	8	0
12	వీరభాగవతము [ముడిగొండ వీరభద్రకవి]		...	1	4	0
13	ప్రౌఢావివాహము [పత్రికాధిపతి]		...	0	4	0
14	గురిగింజ, వత్సలనీతిశతకము	...	...	0	2	0
15	శివానందలహరి [తంగెడ రామకృష్ణకవి]		..	0	4	0
16	లక్ష్మీవిలాసము [[illegible] వెంకటపతి]		...	0	4	0
17	నర్సారావుపేట శతావధానము [తిరుపతివెంకటీయము]		...	0	8	0
18	పత్న్యాంపుత్ర్యాం	,,	...	0	2	0
19	పత్యశబ్దవిచారము	,,	...	0	2	0
20	పురశ్చరణము	,,	...	0	2	0
21	శంతనురాజచరిత్ర	...	..	0	14	0
22	రజస్వలావివాహఖండనము	...	...	0	8	0
23	వర్ణవ్యవస్థ	...	...	0	4	0
24	స్వర్ణకారవ్యవహారము	...	...	1	8	0
25	శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము	...	...	0	10	0
26	తిరుపతివెంకటేశ్వరతత్త్వము	...	...	0	1	0
27	సూతసంహిత-ఆంధ్రము	...	...	2	0	0

అభినవసరస్వతీ కార్యస్థానము,

గుంటూరు.